సేవాభావంతో పనిచేసినప్పుడే గుర్తింపు

కాచిగూడ, ఫిబ్రవరి 27: సేవా భావంతో పనిచేసినప్పుడే గుర్తింపు వ స్తుందని తెలంగాణ గోశాల ఫెడ రేషన్ గౌరవ అధ్యక్షుడు మహేశ్ అగర్వాల్ పిలుపునిచ్చారు. తెలం గాణ గోశాల ఫెడరేషన్ ఆధ్వర్యంలో వనవాసీ కల్యాణ పరిషత్ మల్లికా ర్జున విద్యార్థి వసతి గృహానికి వంట సామగ్రిని మంగళవారం మహేశ్ అగర్వాల్ అందజేశారు. పేదరి కంలో మగ్గుతు న్న పేదలకు చేయూతనందించడంలో ఎంతో తృప్తి ఉంటుందని అన్నారు. కార్య క్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి ప్రేమ్‌చంద్ మనోజ్, దామోదర్ శెట్టి, గట్టు అశోక్‌రెడ్డి, మనోహర్, రాజు, భక్తరామ్ పాల్గొన్నారు.

చంద్రశేఖర్ ఆజాద్‌కు నివాళి

చర్లపల్లి, ఫిబ్రవరి 27: తెలం గాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు షహీద్ చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతిని నిర్వ హించారు. మంగళవారం ఏఎస్‌రా వునగర్ డివిజన్ కమలానగర్‌లోని కేంద్రం స్ఫూర్తి గ్రూప్ కార్యాల యంలో చంద్రశేఖర్ చిత్రపటానికి విజ్ఞానవేత్త శివప్రసాద్ రాజమల్లు, కేంద్రం స్ఫూర్తి గ్రూప్ సభ్యుడు యాదగిరిరావు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్ఫూర్తి గ్రూప్ సభ్యులు లక్ష్మయ్య, ఏఆర్‌వీ. ప్రసాద్, గిరీశం, రాజ మల్లు, శారద, కేకే ఉన్నికృష్ణ, శ్రీని వాస్, తదితరులు పాల్గొన్నారు.

రామానుజ జీయర్ స్వామిజీని సన్మానిస్తున్న మానవ సేవ సమితి ప్రతినిధులు

చిన్నారుల నృత్య ప్రదర్శన

ఎన్నో జన్మల పుణ్య ఫలం

నృత్యార్చన కార్యక్రమంలో రామానుజ జీయర్ స్వామీజీ

చాదర్‌ఘాట్, ఫిబ్రవరి 27: ఆధ్యాత్మిక చింతనతో మాన సిక ప్రశాంతత పెంపొందుతుందని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీని వాస వృధాధర్ నాగ నారాయణ రామానుజ జీయర్ స్వామీజీ అన్నారు. చంచల్‌గూడలోని మానవ సేవ సమితి పోచమ్మ దేవాలయంలో అధ్యక్షుడు బింగి నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నృత్యార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీనివాస వృధాధర్ నాగ నారాయణ రామానుజ జీయర్ స్వామిజీ భక్తులను ఉద్దే శించి మాట్లాడుతూ పురాతన దేవాలయం స్థానంలో కొత్తగా ఆలయాన్ని నిర్మించడం ఎన్నో జన్మల పుణ్య ఫలమని అన్నారు. ఇటువంటి దైవ కార్యంలో పాల్గొన్న ప్రతి భక్తుడు ధన్యులని పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు హిందూ ధర్మ ప్రచార పరిషత్ శ్రీశ్రీశ్రీ స్వామి కమ లేశ్ మహరాజ్, లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ట్రస్టీ రిదేశ్ జాగిర్ దార్ జైన్ విచ్చేశారు. ఈ సందర్భంగా నృత్యార్చనలో చిన్నా రులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి నరేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త

ఐవీఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

మన్సూరాబాద్, ఫిబ్రవరి 27: అంతర్జా తీయ వైశ్య ఫెడరేషన్(ఐవీఎఫ్) ఆధ్వర్యంలో మార్చి 4న నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ కరపత్రాలను మంగళ వారం నాగోల్‌లోని పీబీఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర పర్యా టక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీని వాస్‌గుప్త ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐవీ ఎఫ్ ఆధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలి పారు. మహిళా దినోత్సవానికి మంత్రి సీతక్క, మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ స్టేట్ జనరల్ సెక్ర టరీ పబ్బ చంద్రశేఖర్, మహిళా విభాగం జన రల్ సెక్రటరీ మంజుల, ఐవీఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న, సభ్యులు నరేశ్‌గుప్త, కటకం శ్రీనివాస్, చింతల రజనీకాంత్, భువ నగిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఐవీఎఫ్ పలు కమిటీల నియామకం

అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా జాహ్నవి, హైదరాబాద్ అధ్యక్షురాలిగా చంద్రకళ, కార్య దర్శిగా జ్యోతి, వనస్థలిపురం అధ్యక్షురాలిగా సవిత, కార్యదర్శిగా భవానీ, ఆర్కేపురం అధ్య క్షురాలిగా అరుణ, కార్యదర్శిగా గీత నియమి తులయ్యారు. నూతన కార్యవర్గానికి ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివా స్‌గుప్త నియామక పత్రాలను అందజేశారు.

ఘనంగా బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన

మాదన్నపేట, ఫిబ్రవరి 27: శ్రీశ్రీ శ్రీ నాభి శిల (బొడ్రాయి)ప్రతిషష్ఠాపన కార్యక్రమం మాదన్నపేట మహంకాళి మందిరం పక్కన బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం గంగాసూజ, ముత్రుగ్రహణం, ధ్వజారోహణం, యాగశాల ప్రవేశం, ద్వార పూజ, మహాగణపతి గౌరి పూజ, తదితర పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీ నాభిశిల విగ్రహాన్ని మాదన్నపేట పరిసర ప్రాంతాల్లో మేళతాళాలతో ఊరేగించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ బొక్క భూపాల్ రెడ్డి, చైర్మన్ తంగెళ్ల సుధీర్,బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులు రాచూరి మల్లేశ్, గుర్రం రవీందర్ రెడ్డి, మోహన్ లడ్డు, ధరమ్, విజ య్‌కుమార్, రాచూరి సాంబప్ప, జనపాల మధు, నింబోలా బాబు రావు తదితరులు పాల్గొన్నారు.



విగ్రహ ఊరేగింపులో పాల్గొన్న మాదన్నపేట బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులు

వృద్ధాశ్రమానికి టీవీ వితరణ

రామంతాపూర్, ఫిబ్రవరి 27 : వెంకట్‌రె డ్డినగర్ ఫెవికాల్ క్లబ్ అధ్యక్షుడు చెల్లోజు ఎల్లా చారి ఆధ్వర్యంలో రాం శంకర్‌నగర్ మమతా వృద్ధాశ్రమానికి మంగళవారం టీవీని కార్పొ రేటర్ కక్కిరేణి చేతన హరీశ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సమాజసేవలో ఫెవికాల్ క్లబ్ సంస్థ ముందుందన్నారు. అనంతరం క్లబ్ అధ్యక్షుడు ఎల్లాచారి మాట్లాడుతూ...సమా జంలో మావంతు సేవ గా అనేక కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో ఆశ్రమ అధ్యక్షురాలు భారతీ కమ లాకర్, ఫెవికాల్ రీజినల్ మేనేజర్ అజయ్ ఠాకూర్ ఇన్‌చార్జి ఫిరోజ్ అర్జున్, క్లబ్ సభ్యులు మారెపు రవి, పొలా స కనకాచారి, విశ్వనాథుల రామకృష్ణ, నర్సింహాచారి,ధనం జయ్,సతీశ్,వేణుచారి, బాలు, లింగం, తది తరులు పాల్గొన్నారు.

అభయాంజనేయ ఆలయ నూతన కార్యవర్గం

మన్సూరాబాద్, ఫిబ్రవరి 27: నాగోల్ డివిజన్ పరిధి సౌత్ శ్రీసాయినగర్‌కాలనీలోని శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయ నూతన కార్యవర్గాన్ని మంగళ వారం ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా మల్లేశం, కమిటీ సభ్యులుగా సీహెచ్. అశోక్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, మాధవరెడ్డి, గోపాల్ శర్మ, అంజన్‌రెడ్డి, రాములుగౌడ్, రవీందర్‌రెడ్డి, వీరాంజనేయులు నియమితులయ్యారు. ఈ సంద ర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మల్లేశం మాట్లాడుతూ కాలనీవాసులు, దాతల సహకారంతో అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలి పారు. తన నియామకానికి సహకరించిన కాలనీవాసులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



ఆలయ కమిటీ చైర్మన్ మల్లేశంను సన్మానిస్తున్న కాలనీవాసులు

వీరన్న గుట్టలోని శివాలయాన్ని తీర్చిదిద్దుతాం

మన్సూరాబాద్, ఫిబ్రవరి 27: మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి వీరన్నగుట్టలోని శివాలయాన్ని మంగళవారం జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిష నర్ తిప్పర్తి యాదయ్యతో కలిసి కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి పరిశీలిం చారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన పలు పనులపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల నర్సింహారెడ్డి మాట్లాడుతూ మహా శివరాత్రిని పురస్కరించుకుని వీరన్నగుట్టలోని స్వయంభు శివాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనున్నామని తెలిపారు. చారిత్రాత్మక దేవాలయ అభివృద్ధి కోసం దేవాదాయ శాఖ అధికారులు ప్రత్యేకంగా నిధులు కేటాయిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ డీఈ పున్ననాయక్, డీఈ లావణ్య, ఎస్ఎస్ చంద్రశేఖర్, జవాన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వీరన్నగుట్టలోని శివాలయ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

పరీక్షలు చేయించుకుంటున్న కాలనీ వాసులు

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ఆర్కేపురం, ఫిబ్రవరి 27 : సరూర్‌నగర్ డివిజన్ వెంకటేశ్వర కాలనీ కమ్యూనిటీహా ల్‌లో మంగళవారం యశోద నర్సింగ్ కళా శాల, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మలక్‌పేట్ యశోద హాస్పిటల్ వైద్యుల పర్యవేక్షణలో బీపీ, షుగర్, రక్త పరీక్ష, ఈసీజీ, టుడీ ఈకో, కంటి పరీక్షలతో పాటు తదితర పరీక్షలు నిర్వహించారు. అసరమైన వారికి సల హాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్లు రంగ సంతోష్ కుమార్, రఘు, ధర్మతేజ, వీణకుమారి, సోఫియా, రేణుక, శ్రీధర్, కాలనీ అసోసియేషన్ అధ్య క్షుడు ధనంరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివా సచారి, విజయ కుమార్, సాయిరెడ్డి, శాంతి ప్రసాద్, వెంకట్రావు, శ్రీనివాస్‌రావు, గోప ర్ధన్‌రెడ్డి, సందీప్, సుధాకర్‌చారి, నగేశ్, మధుసూదన్‌రెడ్డితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు

పల్లవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

ఎల్బీనగర్, ఫిబ్రవరి 27 : సరూర్‌నగర్ లోని పల్లవి అవేర్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో అవేర్ గ్లోబల్ హాస్పిటల్ సహకారంతో పల్లవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబి రంలో పేదలకు పరీక్షలు, చికిత్సలు నిర్వహిం చారు. పల్లవి ఫౌండేషన్ చైర్మన్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వైస్ చైర్మన్ మల్క కొమురయ్య నేతృ త్వంలో పల్లవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబి రంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు.

తాళంవేసిన ఇంట్లో చోరీలు

కందుకూరు. ఫిబ్రవరి 27 : పలు గ్రామాల్లో దొంగలు హల్ చల్ చేశారు. తాళం వేసిన ఇండ్లను గుర్తించి చోరీ చేస్తు న్నారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో నగదును, నగలను ఎత్తుకెళ్తు న్నారు. మండల పరిధిలోని దెబ్బడగూడ గ్రామంలో రాత్రి తాళం వేసిన రెండిళ్లలో చోరీకి పాల్పడ్డారు. సురుసాని కమళమ్మ ఇంట్లో రూ. 42 వేలు, పక్కన గల కళ్లెం లక్ష్మమ్మ ఇంట్లో 10తులాల వెండి పట్టగొలు సులను దొంగిలించారు. నెల రోజుల నుంచి దొంగలు చోరీలకు పాల్పడటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

దెబ్బడగూడలో బీరువాలోని వస్తువులను చిందర వందర చేసిన దొంగలు

ఉప్పల్ అభివృద్ధికి నిరంతరం కృషి

- పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే 'బండారి' శంకుస్థాపన

మల్లాపూర్, ఫిబ్రవరి 27 : ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో దశలవారీగా అభివృద్ధి పనులు చేప డుతున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి అన్నారు. అభివృద్ధి పను ల్లో భాగంగా ఆయన మంగళవారం మీర్ పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ శ్రీనివాస్ నగర్‌కాలనీలో రూ. 50 లక్షలతో సీసీ రోడ్డు, కృష్ణానగర్‌లో భూగర్భ డ్రైనేజీ, ఓపెన్ జిమ్ పనులను కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీని వాస్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. అభివృద్ధి పను ల్లో నాణ్యత పాటించాలని సదరు కాంట్రాక్టర్, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, జలమండలి డీజీఎం సతీశ్, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి,మేనేజర్ వేణుగోపాల్, సంక్షేమసంఘం నాయకులు సుఖేం దర్‌రెడ్డి మల్లారెడ్డి, కృష్ణమూర్తి, మల్లే ష్‌గౌడ్, వెంకన్న, నర్సింహ, బాల్ రాజ్, కుమార్‌గౌడ్, అశోక్‌రెడ్డి, రామ కృష్ణ, బీఆర్ఎస్ నాయకులుజంపాల్ రెడ్డి, ప్రసాద్‌గౌడ్, నవీన్‌గౌడ్, సాయి కుమార్, శివాజి, శేఖర్‌గౌడ్, అహ్మద్ గోరి పాల్గొన్నారు.

కాలనీల అభివృద్ధికి కృషి

ఉప్పల్:కాలనీల అభివృద్ధిలో కాలనీ సంక్షే మ సంఘాల పాత్ర కీల కంగా ఉంటుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ లక్ష్మారెడ్డికాలనీలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ఆయన హాజరై ప్రసంగిం చారు. కాలనీల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు, దీర్ఘకాలిక సమ స్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్ర మంలో కాలనీ అధ్యక్షుడు మేకల హన్మంతరెడ్డి, అర్జున్‌రెడ్డి, శామీర్‌పేట ధర్మారెడ్డి, భరత్ పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

చర్లపల్లి: నియోజకవర్గ పరిధి లోని ఆలయాలను అభివృద్ధి చేసేం దుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి అన్నారు. మంగళవారం చర్లపల్లి డివిజన్, ఇందిరా గృహకల్ప కాలనీ లోని శివాలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సన్మానించారు.

ప్రజలే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారు

టీకేఆర్, అనితా రెడ్డి పార్టీ మారడంతో బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి నష్టం లేదు

బడంగ్‌పేట, ఫిబ్రవరి27: మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితా రెడ్డి పార్టీ మారుతారని ముందు ఊహించింది నేనని జల్‌పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్, అధి కార ప్రతినిధి సయ్యద్ అబ్దుల్ రవూఫ్, మీర్జా షాఖీర్ బేగం, అంజద్ ఖాన్ అన్నారు. మంగ శవారం ఎర్ర కుంటలోని బీఆర్ఎస్ పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో వారు మాట్లాడుతూ తీగల కృష్ణారెడ్డి ఆయన కోడలు అనితా రెడ్డి చాలా కాలం నుంచి బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారని అన్నారు. ఏనాడు వారు పార్టీ కార్యకర్తలను పట్టించు కోలేదన్నారు. వారు పార్టీ మారడం వలన పార్టీకి ఎలాంటి నష్టం లేదన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్ పార్టీని ఏమిచేయలేరన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ప్రజలే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారన్నారు. బీఆర్ ఎస్ పార్టీలో జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితా రెడ్డి ఎప్పుడు పనిచేయకున్నా పార్టీ టికెట్ ఇచ్చి జడ్పీ టీసీగా గెలిపించుకొని జిల్లా చైర్ పర్సన్‌ను చేసిందన్నారు. ఆమెకు ఉన్నత పదవులు కల్పిం చిన తర్వాత పార్టీని విమర్శించడం వారికి తగ దన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి వారు చేసింది శూన్యమన్నారు. వారి స్వార్థ ప్రయోజ నాల కోసం పార్టీ మారడం జరిగిందన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న షర్ఫుద్దీన్ హమేద్, అబ్దుల్ రవూఫ్

ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

అంబర్‌పేట, ఫిబ్రవరి 27: అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంక టేశ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మహారాణాప్రతాప్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ విస్తృతస్థాయి కార్యకర్తల(ఆత్మీయ సమ్మేళనం) సమావేశం విజయవం తమైంది. నియోజకవర్గంలోని కాచి గూడ, నల్లకుంట, గోల్నాక, అంబ ర్‌పేట, బాగ్‌అంబర్‌పేట తదితర డివిజన్ల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివ చ్చారు. ఆత్మీయ సమ్మేళనానికి బీఆ ర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వివిధ నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, బండారి లక్ష్మారెడ్డి, అరికపూడి గాంధీ, మాజీ మంత్రి మహమూద్ అలీ, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంక ట్రామరెడ్డి, రావుల శ్రీధర్‌రెడ్డి, తల సాని సాయికిరణ్ కూడా సమ్మేళనా నికి వచ్చారు. ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలను కేటీఆర్ ఉత్తేజపరిచారు. పదేండ్ల తెలంగాణ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృ ద్ధిని వివరిస్తూనే కాంగ్రెస్, బీజేపీ లను విమర్శించారు. అబద్ధపు 420 హామీలు కాంగ్రెస్ ఇచ్చిందని, మార్చి 17 తర్వాత హామీలు నెరవే ర్చకపోతే ప్రజల తరపున కొట్లాడ దామని అన్నారు. కిషన్‌రెడ్డి కేంద్ర మంత్రిగా ఉండి ఏమీ ఒరగబెట్టలే దని దుయ్యబట్టారు. హైదరాబా ద్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు ఇవ్వ కుండా ప్రజలు మంచి తీర్పు ఇచ్చా రని, వారికి శిరస్సు వంచి నమస్క రిస్తున్నానని చెప్పారు. వచ్చే పార్ల మెంటు ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ పట్టు సడలలేదని నిరూపించుకుం దామని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ భవి ష్యత్తులో నాయకులు, కార్యకర్తలకు మంచి అవకాశాలు కల్పించాలని కోరగా, కమిటీలు, పదవుల్లో తప్ప నిసరిగా చోటు కల్పిస్తామని చెప్పారు. అంతకుముందు పార్టీ సీనియర్ నాయకుడు ఎడ్ల సుధాక ర్‌రెడ్డి గజమాలతో కేటీఆర్‌ను సత్క రించారు. బాగ్‌అంబర్‌పేట కార్పొరే టర్ బి.పద్మవెంకటరెడ్డి కూడా కేటీ ఆర్‌ను సన్మానించారు. కార్యక్ర మంలో కార్పొరేటర్లు దూసరి లావ ణ్యశ్రీనివాస్‌గౌడ్, ఇ.విజయ్‌కుమా ర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వనం రమేశ్, కె.పద్మావతిడీపీరెడ్డి, డివి జన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమో హన్, తదితరులు పాల్గొన్నారు.

నాలాలో పూడికతీత పనులు సత్వరం పూర్తి చేయాలి

ఉప్పల్, ఫిబ్రవరి 27 : నాలాలో పూడికతీత పనులను సత్వరం పూర్తిచేయాలని నాచారం డివి జన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారం పెద్దనాలలో పూడికతీత పనులను మంగ శవారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాలాలపై నిర్మించిన బ్రిడ్జిలను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. పూడిక పనులు పూర్తిచేసి, ప్రజలకు సమస్యలు లేకుండా చూడాలన్నారు. ప్రజల సమస్యల పరి ష్కారానికి తమవంతు తోడ్పాటు అందిస్తామ న్నారు. నాలాల పూడిక పనులు సత్వరం పూర్తిచేసే విధంగా అధికారులు తగిన చర్యలు చేపట్టాల న్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, సమస్యలు లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్ర మంలో డీఈ రూప, వర్క్‌ఇన్‌స్పెక్టర్ విజయ్‌కు మార్, నేత లు సాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు.

సింగరేణి కాలనీలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేస్తాం

సైదాబాద్, ఫిబ్ర వరి 27: సింగరేణి కాలనీలో మిషన్ ఛబుత్ర కార్యక్ర మాన్ని నిర్వహించా లని కోరుతూ సింగ రేణి కాలనీ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగిలా రమేశ్ అన్నారు. మంగళ వారం నాగిలా రమేశ్ నేతృత్వంలో కొంత మంది సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ జానకిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగిలా రమేశ్ మాట్లాడుతూ సింగరేణి కాలనీలో ఛబుత్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని, పోలీస్ ఔట్ పోస్టు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సంద ర్భంగా డీసీపీ జానకి సానుకూలంగా స్పందించారని మినీ పోలీస్‌స్టేషన్, సరైన బందో బస్తును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు డేవిడ్, ప్రధాన కార్యదర్శి గుద్దేటి శ్రీను, జెంట్స్ సెక్యూరిటీ సురేశ్, కోశా ధికారి డొప్ప నర్సింగ్, నర్సింగ్‌రావు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

డీసీపీ జానకికి వినతి పత్రం ఇస్తున్న సంఘం ప్రతినిధులు

మహేశ్వరం ఎంపీపీ ఎన్నికల ఫలితాన్ని వెల్లడించొద్దు

హైదరాబాద్, ఫిబ్రవరి 27, నమస్తే తెలంగాణ: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్ష ఎన్నిక నిర్వహించేందుకు హైకోర్టు అనుమతి చ్చింది. అయితే, తిరిగి ఉత్తర్వులు జారీ చేసే వరకు ఆ ఎన్నిక ఫలితాన్ని వెల్లడించ రాదని స్పష్టం చేసింది. తదుపరి విచార ణను రెండు వారాలకు వాయిదా వేసింది. ఈలోగా ప్రతివాదులైన పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, రాష్ట్ర ఎన్నికల సంఘం, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఇతరులు తమ వాదనలతో కౌంటర్ పిటిషన్లు దాఖలు చేయాలని ఆదే శించింది. ఈ మేరకు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ ఎన్వీ శ్రవణ్ కుమార్ ధర్మాసనం మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

మహేశ్వరం మండలంలో ఖాళీగా ఉన్న ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించ కుండా మండల అధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించాలనే నిర్ణయాన్ని సవాలు చేస్తూ మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు రత్నావత్ సునీత హైకోర్టును ఆశ్రయించారు. ఖాళీగా ఉన్న ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వ హించాకే ఎంపీపీ ఎన్నిక నిర్వహించేలా ఉత్త ర్వులు జారీ చేయాలని పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది పీవీ కృష్ణయ్య కోరారు. ఎంపీపీ ఎన్నిక నిర్వహించేందుకు అనుమతించిన హైకోర్టు, ఫలితాలను గోప్యంగా ఉంచాలని షరతు విధించింది.